# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 11 ఫిబ్రవరి 2025

Digital Edition


### 'రేవంత్ రెడ్డి మళ్లీ గెలిస్తే

## రాజకీయ సన్యాసం తీసుకుంటా

ప్రజా గొంతుక డెస్క్ రైతులతోపాటు ప్రజలందరికీ మోసం చేసిన రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.కొడంగల్ ఉప ఎన్నికలో రేవంత్ రెడ్డి మళ్లీ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాలనపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు ధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 'రేవంత్ రెడ్డి అయన అల్లుడికి భూములు ఇవ్వడానికి లగచర్ల, హకీంపేట రైతులను ఇబ్బందులు పెడుతున్నాడు ఇల్లు దాటని లంబాడి ఆడబిడ్డలకు ఇబ్బందులు పెడితే, ఢిల్లీకి వెళ్లి సమస్యలు చెప్పుకున్నారు' అని కేటీఆర్ వివరించారు.



## అర్చకుడిపై దాడి ఎవరిని వదిలిపెట్టం...

ప్రజా గొంతుక డెస్క్ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి జరిగిన ఘటనపై తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన చేశారు.రామ రాజ్యం పేరుతో దాడులు చేసే వారిని ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.రామరాజ్యం పేరుతో చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని శ్రీధర్ బాబు తెలిపారు. ఇది హేయమైన చర్య అని, రామరాజ్యం పేరుతో రౌడీయిజం చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదని చెప్పారు.రాముడి పేరును బద్నామ్ చేస్తూ అరాచక అనాగరిక కార్యక్రమాలకు పాలపడడం దుర్మార్గమని శ్రీధర్ బాబు అన్నారు. వారు చేసే ఆగడాలకు రాముడి పేరును వాడుకుంటు రామరాజ్యం అని చెప్పడం క్షమించని నేరమని చెప్పారు.



## బీజేపీ సంచలన వ్యూహం..

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈనెల 12వ తేదీ నుంచి కేరళ, తమిళనాడులో పవన్ టూర్ ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి.4 రోజుల పాటు ఆయా రాష్ట్రాల్లో వివిధ ఆలయాలను ఆయన సందర్శించనున్నారు. అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుసరామస్వామి, అగస్థ్యజీవసమాధి కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను పవన్ సందర్శిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. పవన్ కల్యాణ్ ఇటీవల సనాతన ధర్మం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాత వారాహీ దీక్షను చేపట్టిన పవన్, తిరుపతి లడ్డూ కల్తీ సమయంలో ప్రాయాశ్చిత దీక్షను చేపట్టారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.



## చంద్రబాబు మాస్టర్ ప్లాన్..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. గత వైసీపీ పాలనలో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఇంటిని సీఎం%ఎ% క్యాంపు కార్యాలయంగా మార్చుకుని అక్కడే నివాసం ఉండిన వైఎస్ జగన్‌కు, కొత్త ప్రభుత్వం ఇప్పుడు కఠిన పరీక్ష పెడుతోంది.తాజాగా, జగన్ నివాసం వద్ద జరిగిన కొన్ని ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఆయన ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తాడేపల్లిలోని జగన్ నివాసం వద్ద గతంలో వైసీపీ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులు చేపట్టి, డివైడర్లు ఏర్పాటు చేసింది. సీఎం నివాసానికి వెళ్లే మార్గాన్ని రక్షణ కోణంలో బ్యారికేడ్లు పెట్టి సాధారణ ప్రజలకు రాకపోకలు నిలిపివేసింది. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది.ప్రభుత్వ సిబ్బంది నిన్న ఈ కెమెరాలను బిగించి వెళ్లగా, ఇవాళ్టి నుంచి అవి పనిచేయడం ప్రారంభించాయి. దీంతో, జగన్ ఇంటికి వచ్చే వారి కదలికలను కూడా గమనించే వీలుంటుంది. ఇకపై ఈ పరిణామాలకు వైసీపీ ఎలా స్పందిస్తుందో చూడాలి.



## రిలయన్స్ నుంచి మరో కొత్త డ్రింక్..



ప్రజా గొంతుక డెస్క్ రిలయన్స్ సంస్థ మరో కొత్త డ్రింక్‌ను మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. ఇది కేవలం రూ.10లకే అందుబాటులోకి రానుంది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ క్రీడా పరిశ్రమను మార్చివేసే స్పోర్ట్స్ డ్రింక్ 'స్పిన్నర్' ను విడుదల చేసింది.లెజెండరీ క్రికెట్ ఆటగాడు ముత్తయ్య మురళీధరన్ సహకారంతో రూపొందించిన ఈ స్పోర్ట్స్ డ్రింక్, వినియోగదారులకు తక్కువ ధరలో లభించనుంది. కేవలం రూ.10కే మార్కెట్‌లో అందుబాటులోకి రానుంది. స్పిన్నర్ రాబోయే మూడు సంవత్సరాల్లో 1 బిలియన్ డాలర్ల విలువైన స్పోర్ట్స్ బెవరేజ్ విభాగాన్ని రూపొందించేందుకు ముందడుగు వేస్తోంది.స్పిన్నర్ డ్రింక్ శరీరానికి తక్షణ శక్తినిచ్చి హైడ్రేషన్ బారిన పడకుండా చేస్తుంది. ఫిట్‌నెస్‌గా ఉండాలనుకునేవారు, క్రీడాకారులు, రోజు పనుల్లో శక్తి నష్టపోయే వారందరికీ ఇది అద్భుతంగా పనిచేస్తుంది. జిమ్‌లో వర్కౌట్ చేస్తూన్నా, క్రికెట్ మైదానంలో శ్రమిస్తున్నా.. స్పిన్నర్ మీ శరీరంలో తగ్గిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి అందించేందుకు వీలుగా పనిచేస్తుంది.

# భారీగా తగ్గుతున్న నాగార్జున సాగర్ రిజర్వాయర్ నీటిమట్టం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:10



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం రోజురోజుకు భారీగా తగ్గు ముఖం పడుతుంది గతఅక్టోబర్ నెల చివరి వరకు 590 అడుగులుగా ఉన్న నీటిమట్టం ఫిబ్రవరి నెల మొదటి వారం వరకు 45 అడుగులు మేర తగ్గి 545అడుగులుగా ఉన్నది.వేసవికాలం ఆరంభం కాకముందే ఈ విధంగా రిజర్వాయర్ నీటిమట్టం తగ్గుముఖం పడుతూ ఉండటంతో ఆయకట్టరైతుల్లోఅప్పుడే ఆందోళన మొదలైంది.ఇప్పటికే సాగర్ జలాలకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల విషయంలో కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఈ రబీ సాగు సమయంలో సకాలంలో నీరు అందుతుందో లేదోఅని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు కుడి, ఎడమ కాలువల ద్వారా విడుదల కొనసాగిస్తూ ఉండటంతో రిజర్వాయర్ లోనీటిమట్టం భారీ గా తగ్గుముఖం పడుతుంది.ప్రాజెక్ట్ గరిష్ట నీటి మట్టం 590 అడుగులకు గాను ఆది వారం సాయంత్రానికి 544.90సాగర్ రిజర్వాయర్ పూర్తి సమాచారం..అడుగులుగా ఉంది.నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా ఇది 312.50 టి ఎం సీ లకు సమానం. ప్రస్తుతనీటిమట్టం 544.90 అడుగులు ఉండగా ఇది 198.6870 టి.ఎం.సి ల కు సమానం.అయితే నాగార్జునసాగర్ ఎడమ కాలువద్వారా8193 క్యూసెక్కులు కుడికాలువ ద్వారా 10040 క్యూసెక్కులు ఎస్ ఎల్ సిఏఎంఆర్పి ద్వారా 2200 నో లెవెల్ కెనాల్ వరదకాలు ద్వారా 280 క్యూసెక్కుల అవుట్ ఫ్లో గా దిగివకు విడుదల చేస్తున్నారు.జల విద్యుత్ కేంద్రం ద్వారా ఎటువంటి విద్యుత్ జరగటంలేదు.అయితే ప్రాజెక్టు నుండి 20713 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా విడుదల అవుతుండగా. రిజర్వాయర్కు ఎటువంటి ఇన్ఫ్లో లేదు.

# రైతులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలి..

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 10 ఫిబ్రవరి 2025.



చెరువుకొమ్ము తండ గ్రామ పరిధిలో ఉన్న బోడ తండలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన.ఎన్నికల ముందు రైతులకు,మహిళలకు,ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బోడ తండ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలియజేశారు.నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు. బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ గారి ఆధ్వర్యంలో మహిళలు, పార్టీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బోడ మురళి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని,రైతు భరోసా పథకంలో ఎకరానికి సంవత్సరానికి 15వేల రూపాయలు చొప్పున ఇప్పటికే రూ. 17500 చొప్పున రైతులకు ప్రభుత్వం బాకీ పడిందని అది పూర్తిగా రైతులకు చెల్లించాలని అన్నారు. సన్న వడ్లు పండిస్తే క్వింటాలుకు రూ. 500బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పటికి పూర్తిగా రైతులకు బోనస్ ఇవ్వకుండా దాటవేస్తూ కాలయాపన చేస్తుందని మండిపడ్డారు.భూమి లేని ప్రతి వ్యవసాయ కూలికి ఆత్మీయ భరోసా కింద ఎకరానికి ఏడాదికి 12వేల రూపాయలు పథకం అంటుకెక్కిందని ఈ విధంగా అనేక రకాల పథకాలను మర్చిపోయి సోమరిపోతుల మారిన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ యొక్క నిరసన కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఇప్పటికైనా ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చినటువంటి అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో:- బీఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ బోడ మంగీలాల్.కో ఆప్షన్ మెంబర్ బోడ దంజ్య,వాంకుడోత్ బాలు. బోడ ఈర్య.యూత్ నాయకులు బోడ శ్రీను.రాజా.రమేష్.వెంకన్న.రవి.ప్రసాద్. సుమన్.రాజేందర్.సతీష్.కిషన్.రంజా. భాస్కర్.మహిళలు.గ్రామ నాయకులు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.తదితరులు పాల్గొనడం జరిగింది..



# లక్ష్మీపురం లో బి ఆర్ఎస్ నాయకుల నిరసన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి డి కుమార్ నర్సంపేట

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో నర్సంపేటలో పైలెట్ ప్రాజెక్టు వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టు యధావిధిగా కొనసాగించాలని, నాణ్యమైన విద్యుత్తు రైతులకు అందించాలని అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సభలలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఎప్పుడు ఇస్తారు చెప్పాలని, కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని, గ్రామ పార్టీ అధ్యక్షులు పిండి రాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మామునూరు సుమన్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని లక్ష్మణ్ డైరెక్టర్ పురుషోత్తం బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు రాయరాకుల బాబురావు సోషల్ మీడియా కన్వీనర్ మామునూరి ప్రవీణ్,మాజీ వార్డ్ మెంబర్ ముధం కుమార్ స్వామి, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ కార్యకర్తలు మనీ, స్వామి, కుమారస్వామి, మల్లయ్య, స్వామి, వేముల విజేందర్రెడ్డి, ప్రేమ్ సాగర్ గద్దల సాంబయ్య, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలి

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 10 ఫిబ్రవరి 2025.

అక్కలచెడలో బి. ఆర్. ఎస్. నాయకుల నిరసన ఎన్నికల ముందు రైతులకు,మహిళలకు,ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అక్కలచెడ గ్రామంలో బి. ఆర్.ఎస్. నాయకులు నిరసన తెలియజేశారు.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో భారాస మండల యూత్ ఇంచార్జి, గ్రామ క్లస్టర్ ఇంచార్జి కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, పార్టీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి కృష్ణ చైతన్య, మాజీ సర్పంచ్ భూక్య కిషన్ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని,రైతు భరోసా పథకంలో ఎకరానికి సంవత్సరానికి 15వేల రూపాయలు చొప్పున ఇప్పటికే రూ. 17500 చొప్పున రైతులకు ప్రభుత్వం బాకీ పడిందని అది పూర్తిగా రైతులకు చెల్లించాలని అన్నారు. సన్న వడ్లు పండిస్తే క్వింటాలుకు రూ. 500బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పటికి పూర్తిగా రైతులకు బోనస్ ఇవ్వకుండా దాటవేస్తూ కాలయాపన చేస్తుందని మండిపడ్డారు.భూమి లేని ప్రతి వ్యవసాయ కూలికి ఆత్మీయ భరోసా కల్పించాలని కోరారు.



# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట (డి కుమార్)

నర్సంపేట నియోజకవర్గ స్థాయి లో మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్న రైతు నిరసన కార్యక్రమాన్ని నర్సంపేట మండలం లోని గురిజాల గ్రామంలో రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారురైతులందరికీ ఋణ మాఫీ చేయాలి.ఎకరాకు రూ 15 వేలు రైతు భరోసా ఇవ్వాలి. బోనస్ డబ్బులు చెల్లించాలి.ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రూ,12 వేలు ఇవ్వాలి. రైతులకు ఎకరాకు రూ 17500/- బాకీ ఉన్న రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలి.తదితర డిమాండ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బోగస్ హామీ అని తేలిపోయింది నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట (కుమార్)





కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని డిమాండ్ చేస్తూ స్వగ్రామామైన నల్లబెల్లిలో రైతుల నిరసన కార్యక్రమ%శీ%లో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బోనస్ హామీ బోగస్ అని తేలిపోయింది..రుణమాఫీ కాక రైతు బ్రతుకు రణంగా మారింది..కాంగ్రెస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకైంది..వ్యవసాయ కూలీలను బానిసలుగా చూస్తున్న కాంగ్రేస్ సర్కార్బీఆర్ఎస్ ఆద్వర్యంలో ఏక కాలంలో 179 గ్రామ పంచాయితీల్లో రైతన్న నిరసనగళంకర్షకులను మోసం చేస్తున్న కాంగ్రేస్ సర్కారుపై తమ గళం విప్పి గర్జించిన రైతులు,రైతు కూలీలురుణమాఫి,రైతుభరోసా,బోనస్,రైతుకూలి సాయం పేరుతో రైతన్నకు దోకా చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం..రోడ్లపైకి వచ్చి రేవంత్ సర్కారుపై మెరుపు నిరసన తెలిపిన రైతులునియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యక్షంగా నిరసనలో పాల్గొన్న 20 వేల మంది రైతులుసర్కారు అసమర్థతను నిలదీసేందుకు కదంతొక్కిన 179 పల్లెలుహామీలు అమలు చేయ్.. లేదంటే దిగిపో అంటూ గర్జించిన రైతులు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,



# చర్ల మండలంలో ఘనంగా విశ్వకర్మ భగవానుని పండుగ

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం విశ్వ సృష్టి విశ్వకర్మ పండుగను మండల విశ్వకర్మలు పాల్గొని ఘనంగా జరుపుకున్నరు.ఈ సందర్భంగా స్వర్ణకార సంఘ సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాగశుద్ధ త్రయోదశి రోజున విశ్వసృష్టి విశ్వకర్మ పండుగను జరుపుకుంటాము. ఈ సకల చరాచర సృష్టికి ఆధారమైన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీమద్విరాట్ విశ్వకర్మ సృష్టి నిర్మాణం చేశాడు.విశ్వకర్మ భగవానుడు ఈ భూమి ఆకాశము గాలి నీరు అగ్ని సృష్టి స్థితి లయ కారకులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులైన త్రిమూర్తులు సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు ఇంద్రుడు లేనప్పుడు తనను తాను సృష్టించుకుని. పంచ ముఖముల నుండి పంచ బ్రహ్మ లను సృష్టించాడు.ఆ పంచ బ్రహ్మలే మను మయ త్వష్ట శిల్పి శిల్పజ్ఞ వారే కమ్మరి వడ్రంగి కంచరి శిల్పి విశ్వజ్ఞ విశ్వబ్రాహ్మణులు ఈ పంచ వృత్తుల చే ఈ విశ్వ సమాజానికి జీవను ఉపాధికి ఉపయోగపడే వస్తువులను తయారు చేసి సమాజ సేవ చేయుచున్నారు.వ్యవసాయానికి గృహ ఉపకరణాలను.దేవతామూర్తులను.తదితర ఎన్నో తయారు చేసి ఇచ్చేటువంటి వాస్తు శిల్పులు తొలి ఇంజనీర్స్ వీరే ఈ పంచ వృత్తులు సమాజ శ్రేయస్సు కోరే విశ్వబ్రాహ్మణులు అన్ని కలలకు ఆరాధ్యుడైన శ్రీ విరాట్ విశ్వకర్మ ని ఆరాధించి ఘనంగా జరుపుకున్నారు.ఈ పండుగను ప్రతి సంవత్సరం మన భారతదేశమంతా అన్ని పండుగలు లాగానే జరుపుకోవాలని ఆ విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు పొందాలని మనమంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో గడపాలని ఆ భగవంతున్ని ప్రార్థించుకుందాం.ఈ కార్యక్రమంలో ముత్తారం రత్తయ్య.గడ్డం మోహనా చారి. విశ్వనాధుల బ్రహ్మయ్య.వలబోజు సుదర్శన చారి.ముత్తారం శీను.బెజ్జంకి మనోహర చారి.తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవత (బొడ్రాయి) - పోచమ్మ తల్లి 11వవార్షికోత్సవ కార్యక్రమం .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 ఫిబ్రవరి 2025.

తేదీ 13- 2-2025 గురువారం రోజున మఘా నక్షత్ర యుక్త సుముహూర్తమున సిద్దేశ్వర ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడును. ఉదయం అఖండ దీపారాధన , మహాగణపతి పూజ ,నవగ్రహ పూజ మరియు అభయ హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి యంత్ర ప్రతిష్ట , విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడును .అనంతరం అభయహనుమాన్ స్వామివారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కలదు. కావున భక్తులందరూ కూడా అధిక సంఖ్యలో విచ్చేసి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా తెలియజేస్తున్నాం.

గమనిక : ప్రతిష్ట హెూమంలో పాల్గొనేవారు ముందుగా తెలియజేయగలరు.

ఇట్లు
దేవాలయ కమిటీ సభ్యులు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపైనిరసనతెలిపినకోనాపురంబీఆర్ఎస్పార్టీనాయకులు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుకు న్యూస్ ) , 10 ఫిబ్రవరి 2025.



నర్సంపేట మాజీ శాసనసభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, కోనాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో , కోనాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు,మహిళలకు,ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెల్ది సుజాత సారంగం , మాజీ ఎంపిటిసి గుండాల మహేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని,రైతు భరోసా పథకంలో ఎకరానికి సంవత్సరానికి 15,000 రూపాయలు చొప్పున చెల్లించాలని , సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500బోనస్ చెల్లించాలని ,భూమి లేని ప్రతి వ్యవసాయ కూలికి ఆత్మీయ భరోసా కింద ఎకరానికి ఏడాదికి 12000 రూపాయలు చెల్లించాలని , కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రైతు కన్వీనర్ బాణాపురం రాజేందర్ , కౌడగాని రాజీరు , పున్నం నరసయ్య ,ఇందూరు నర్సిరెడ్డి, గుజ్జుల బాబురావు, చిలివేరు చిరంజీవి ,ఈర ఐలుమల్లు, కళ్లెపు నరసయ్య, అనుముల జనార్ధన్, జంగిలి చంద్రు ,చిలువేరు రంజిత్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శిథిల వ్యవస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రం

ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు కెసిఆర్ కాలనీలో ఓ ఇల్లును ఆశ్రయించిన అంగన్వాడీ చిన్నారులు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సింగిరెడ్డిపల్లి పంచాయతీ చెందిన, మద్దులగూడెం గ్రామంలో రామాంజనేయ పురం అంగన్వాడి కేంద్రం శిథిల వ్యవస్థకు చేరుకుంది, ఈ అంగన్వాడీ కేంద్రానికి ఉపాధ్యాయులుగా కోరసా ప్రమీల పని చేస్తున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 2018 ఐ టి డి ఏ పీవో అధికారిని కలిసి సమస్య వివరించగా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఇప్పటికీ ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నతీరుగా మారిందన్నారు. మణుగూరు ఐసిడిఎస్ అధికారిని లక్ష్మి గారికి తమ గోడును విన్నవించగా అధికారి తాత్కారికంగా ఆ గ్రామంలో అద్దెకు తీసుకోమని నడిపించమని అన్నారు అయితే ఆ గ్రామంలో అద్దెకు ఏమి దొరకక పోవడంతో కేసీఆర్ కాలనీలో ఉన్న ఇల్లును శుభ్రం చేసుకుని అంగన్వాడి కేంద్రం నడిపించాల్ సి వస్తుందని అంగన్వాడికి వచ్చే పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన అంగన్వాడి కేంద్రాన్ని ప్రకటించాలని పత్రికా ముఖంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు కొరసా ప్రమీల అధికారులను కోరారు.

## తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది

బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ అవగాహన సభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
ప్రజా గొంతుక న్యూస్/భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,(ఫిబ్రవరి 10):



తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని,కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.అంతకు ముందు మొగుళ్లపల్లి ఎంట్రన్స్ లోని రావి చెట్టు నుండి బస్టాండు సెంటర్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించగా,ఆ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని అన్నారు.కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు.2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని,ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు.ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస - బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు పిలుపునిచ్చారు.పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని,వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు,జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదు

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి ఫిబ్రవరి 10 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే తిరుగుబాటు తప్పదని టియుజెఏసి రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాలతోటి త్యాగాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించినందున ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపమని. అని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పడంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపి అధికారంలో రావడానికి ఉద్యమకారుల కృషి ఎనలేనిదని.విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడచినప్పటికీ నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని జూన్ రెండు వరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన జల్లి కాంగ్రెస్ నాయకులు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 ఫిబ్రవరి 2025.




లినర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారిని జల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి జల్లి గ్రామ అభివృద్ధి విషయం గురించి చర్చించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు అంబాల రవి,ఇరుకుల శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, జరుపుల ప్రవీణ్,ఎండీ యాకుబ్ పాషా,జక్క రవి,మాజీ సర్పంచ్ జరుపుల బిక్షం,కొర్ర మోహన్,కొర్ర భద్రు, శివ,శ్రీను,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో హాలియాలో వ్యవసాయ మార్కెట్లోకందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :హాలియా: ఫిబ్రవరి:10



నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియ వ్యవసాయ మార్కెట్లో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అసిస్టెంట్ రిజిస్టర్ మురళి చారి సంఘ సెక్రెటరీ రావుల సత్యం,ఏవో సరిత మార్కెట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ షేక్ గౌస్ బాబా,ఏఈఓ కళ్యాణ్, సంఘం సిబ్బంది శంకర్ ,జానకి రాములు,శ్రీనయ్య, ఆయుభ్ ఖాన్,మత్తయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సారెస్పీ డిబిఎం 38 కాలువ ద్వారా సాగు నీరు అందించాలి

సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్
ప్రజా గొంతుక న్యూస్/భూపాలపల్లి జిల్లా ప్రతినిది,(ఫిబ్రవరి 10):



ఎస్సారెస్పి డిబిఎం 38కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిచాలని సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో సాగు నీరు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ప్రాజెక్టుల్లో నీరు నిల్వ చేయడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయ్యిందని,భూగర్భజలాలు అడుగంటి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం యాసంగి పంటకు నీరు లేక ఎండిపోయే దశలో ఉందని,రైతులు ఆగమ్య గోచర పరిస్థితిలో ఉన్నారని, రైతులు ఆరుగాలం కష్ట పడి పని చేసి పంట చేతికి వచ్చే దశలో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈప్రాంత రైతుల సంక్షేమం కోసం ఎస్సారెస్పీ డిబిఎం 38 కెనాల్ ద్వారా రేగొండ,చిట్యాల, టేకుమట్ల లోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంగి రాజు,జీడి రాజు, బండారి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో నిరసన తెలపడం సిగ్గు చేటు. ( కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ).

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 10 ఫిబ్రవరి 2025.



బిఆర్ఎస్ నాయకులు అన్ని గ్రామ పంచాయతీలలో నిరసన తెలపడం సిగ్గు చేటని, గడిచిన 10 సంవత్సరాల్లో ఎంత మేరకు అభివృద్ధి చేసారో , బిఆర్ఎస్నాయకులు చర్చకు రావాలని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పేద కుటుంబాన్ని ఆదుకోలేదని, గ్రామాలలో ఏ ఒక్క పేదవారికి డబల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వలేదని, లక్ష రూపాయల రుణమాఫీ ఎన్ని వాయిదాలలో ఇచ్చారో తెలుసని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని వివరించారు. ఏక కాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ,.మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం, పేద ప్రజలకు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ పథకం, రేషన్ కార్డుల జారీ మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తుందని , స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దపీట వేయాలని ప్రజలను మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు.

## రైతు మహా ధర్నాకు బయలుదేరిన రవన్న సైన్యం

కొండారెడ్డిపల్లి యువ నాయకులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో.....
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

కొడంగల్ లో...బిఆర్ఎస్పార్టీ రైతు మహాధర్నకు కొండారెడ్డిపల్లి గ్రామం నుండి ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో.... పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... దశరథ, శ్రీశైలం యాదవ్, ఆసిఫ్, రామ్ రెడ్డి, రవన్న, మురళి, కుమార్, రమేష్ యాదవ్, రాజేష్, తయ్యబ్, శ్రీకాంత్, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది





# అర్చకుడు రంగనాథ్ పై దాడిని ఖండించినమాజీమంత్రులు

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను సౌందర్యను పరామర్శించిన  బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి పాడి కౌశిక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఇతర ముఖ్య నేతలుచిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ ఆలయంలో సేవలు అందిస్తున్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అధోగతి పాలయ్యిందిఇది అత్యంత దుర్మార్గమైన నీచమైన కార్యక్రమంఇది ఎవరు చేసినా ఏ పేరిట చేసిన ఏ యెజెండ తో చేసిన ఉపేక్షించకూడదుదైవ సేవలో నిమగ్నమయ్యే రంగరాజన్, సౌందర్య రాజ్యం కుటుంబ పరిస్థితి ఈ విధంగా ఉందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చుఈ దాడికి పాల్పడ్డవారు ఏ ముసుగులో ఉన్న ఈ జెండా పట్టుకున్న వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలిఈ దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలిభవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలిఅర్చకుడు రంగరాజన్‌పై దాడి.. కేటీఆర్ ఏమన్నారంటే  ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ ప్రతినిధులు దాడికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. ఈ దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్  తీవ్రంగా ఖండించారు. సోమవారం ఉదయం అర్చకుడు రంగరాజన్‌ను కేటీఆర్ కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కుటుంబం సేవ చేస్తోందన్నారు. రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు. రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డిని ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని ఈరోజు మొయినాబాద్ పోలీసులు.. అరెస్ట్ చేశారు. అలాగే పరారీలో ఉన్న కోసం గాలింపు చర్యలు చేపట్టారు.కాగా.. ఈ నెల 7న వీరరాఘవరెడ్డి తన అనుచరులతో కలిసి రంగరాజన్ నివాసానికి చేరుకున్నారు. చిలుకూరు బాలాజీ ఆలయం ప్రాంగణంలోనే రంగరాజన్ నివాసం ఉంటుంది. ఆయన ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలన్నారు. అలాగే దేవాలయాన్ని తమకు అప్పగించాలని రంగరాజన్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. దీన్ని వ్యతిరేకించిన రంగరాజన్‌పై వీరరాఘవరెడ్డి, అతడి అనుచరులు దాడి చేశారు. దీనిపై రంగరాజన్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు 22 మంది ఈ దాడిలో పాల్గొన్నట్లు తెలుస్తోంది..

## ధనవంతులు కూడా కొనలేని స్థాయికి బంగారం


.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



రోజులు మారుతున్నా పసిడి ధరలు మాత్రం చల్లారటం లేదు. నిరంతరాయంగా పెరుగుతూపోతున్న ధరలతో సామాన్యులు గోల్డ్ కొనటం కలగా మారుతోందని అంటున్నారు. వరుసగా పెరుగుతున్న ధరలను చూసి ధనవంతులు సైతం గందరగోళానికి గురవుతున్నారు. ఈ క్రమంలో నేడు పెరిగిన రిటైల్ ధరలను గమనించాకే కొనుగోలు చేయండి.ప్రస్తుతం పెరుగుతున్న పసిడి ధరలు దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. వాస్తవానికి అమెరికా తాజా ట్రేడ్ టారిఫ్స్ కారణంగా ముందస్తు వ్యూహాత్మక రక్షణ చర్యల్లో భాగంగా చైనా నుంచి పసిడి డిమాండ్ పెరగటంతో అంతర్జాతీయంగా పసిడి ధరలు సరికొత్త రికార్డు స్థాయిలకు చేరుకున్నాయి. ప్రస్తుతం చైనా-యూఎస్ ట్రేడ్ వార్ కారణంగా అప్రమత్తమైన ప్రపంచ దేశాల నుంచి కూడా పసిడికి డిమాండ్ పెరుగుతోంది. దీనికి అదనంగా అమెరికా జాబ్ డేటా, ద్రవ్యోల్బణం, నెమ్మదిగా కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ వంటి ఇతర కారణాలు సైతం పసిడి పరుగుకు కారణంగా ఉన్నాయి.22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 10గ్రాములకు ఏకంగా రూ.3500 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన గోల్డ్ విక్రయ రిటైల్ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7980, ముంబైలో రూ.7980, ఢిల్లీలో రూ.7995, కలకత్తాలో రూ.7980, బెంగళూరులో రూ.7980, కేరళలో రూ.7980, పూణేలో రూ.7980, వడోదరలో రూ.7985, జైపూరులో రూ.7995, లక్నోలో రూ.7995, కోయంబత్తూరులో రూ.7980, మంగళూరులో రూ.7980, నాశిక్ లో రూ.7983, మైసూరులో రూ.7980, అయోధ్యలో రూ.7995, బళ్లారిలో రూ.7980, నోయిడాలో రూ.7995, గురుగ్రాములో రూ.7995 వద్ద కొనసాగుతున్నాయి.

## కరువు ప్రాంతాలకు సాగునిళ్ళు తేవడమే మా ధ్యేయం

శ్రీ శ్రీ ఆంధోల్ మైసమ్మ జలసాధన సమితి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



ఎల్లగిరి, కైతాపురం, ఎల్లంబావి, ఆంతమ్మ గూడెం,కొయ్యలగూడెం,మల్కాపురం,తుప్రాన్పేట గ్రామాల రైతులు,రైతు కూలీలు వ్యవసాయం పైన ఆధారపడే వారు మరియు సబ్బండ వర్గాల ప్రజలు కరువులో  ఉన్న ప్రాంతానికి సాగు నీరు తేవడమే ధ్యేయంగా సోమవారం రోజున ఉదయం10:00 గంటలకు రిక్కల నిర్మలనర్సిరెడ్డి ఫంక్షన్ హాల్ ఎల్లగిరి ఎక్స్ రోడ్డు లో మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ ప్రాంతములోని చెరువులు, కుంటల్లో  నీరు లేక ఈ ప్రాంతం అంతయు ఎడారిగా మారిపోవుచున్నది. ఇదేవిధంగా ఉంటే మునుముందు త్రాగడానికి నీరు దొరకక మనుషులకే కాకుండా  పశు, పక్షులకు ప్రమాదం ఏర్పడే అవకాశం కలదు. ఉన్న కాస్త సాగు చేసిన వరి పంట ఎండలకు బోర్లు ఎండిపోయినాయి అని రైతులు బోరున విలపించారు. శాంతి యుతంగా ప్రభుత్వాన్ని ఒప్పించి  సాగు నీళ్ళు సాధించాలి అని ఏక తాటి పైకి వచ్చారు సమావేశం లో వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మరియు సుమారు 200 మంది రైతులు  వ్యవసాయం పై ఆధార పడిన వారు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకానికి సామగ్రిని పంపిణీ చేసిన సి.ఆర్.పి.ఎఫ్

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, సి.ఆర్.పి.ఎఫ్ 81బి.ఎన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ క్రింద, గ్రామ ప్రజలకు పుట్టగొడుగుల పెంపకానికి సంబంధించిన సామగ్రిని పంపిణీ చేసారు. తెలంగాణ రాష్ట్రంలోని సున్నితమైన నక్సల్ ప్రభావిత చెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని జె టి ఎఫ్‌చెన్నపురంలో 04 వీలర్ వాహనాలను బోధించే కోచింగ్ సెంటర్ను ప్రారంభించారు. 81 బెటాలియన్కు చెందిన సంతోష్ సింగ్ చౌహాన్ (సెకండ్ కమాండింగ్ ఆఫీసర్) మార్గదర్శకత్వంలో పి.సురేష్ (అసిస్టెంట్ కమాండెంట్) సమన్వయంతో సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా హాజరైన అధికారులు యువత జనజీవన స్రవంతిలో ఉండాలని సూచించారు.









## భద్రాచల దేవస్థానానికి 250 కిలోల గోటి తలంబ్రాలు

ప్రజా గొంతుక గజ్వేల్

భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల్లో దీక్షలో తెలంగాణ నుండి మన గజ్వేల్ లోని రామకోటి సంస్థకు ముచ్చటగా మూడో సారి అవకాశం ఇవ్వడం అభినందనీయం అని సోమవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ డెవలప్మెంట్ మాజీ అధికారి ముత్యం రెడ్డి.ఈ సందర్భంగా ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 26సంవత్సరాల సేవను గ్రహించిన భద్రాచల దేవస్థానం సీతారాముల కళ్యాణంలో ఉపయోగించే గోటి తలంబ్రాల బాధ్యతను అప్పగించడం అభినందనీయం అన్నారు. గత 2సంవత్సరాలు ఒకసారి 20కిలోలు, ఇంకోసారి 150కిలోలు ఇవ్వగా ఈసారి ఏకంగా 250కిలోలు ఇవ్వడం భద్రాచల దేవస్థానం వారు రామకోటి రామరాజు మీద ఉన్న భక్తిని చూపిస్తుందన్నారు.అనంతరం మాజీ గడా ఆఫీసర్ ముత్యంరెడ్డి మాట్లాడుతూ రామకోటి రామరాజు నిర్విరామంగా చేస్తున్న రామభక్తి అమోఘం అని కొనియాడారు.



## ఆలయ నిర్మాణానికి రూ. 3 లక్షలవిరాళం.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.

కామారెడ్డి జిల్లా, పాల్వంచ మండలం, ఇసాయిపేట గ్రామంలో నూతన నిర్మించిన శివాలయ, రామాలయానికి మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు గతంలో ఇచ్చిన మాట ప్రకారం, అక్షరాల మూడు లక్షల రూపాయలు విరళంగా ఇవ్వడం జరిగింది. సోమవారం ఆలయంలో శివలింగ, సీతారామలక్ష్మణ హనుమంతుల వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదపండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కల్యాణ మహెూత్సవాన్ని శివనామ, గోవిందనామ స్మరణల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. ఈ  కార్యక్రమంలో నర్సింగ్ రావు అందుబాటులో లేకపోవడం వలన వారి బృందం మాజీ వైస్ ఎంపీపీ జిడిపల్లి నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దెల రాజు, ఇసాయిపేట మాజీ ఎంపీటీసీ నారాయణ, మాజీ ఉపసర్పంచ్ రంజిత్ కుమార్, నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త అరవింద్, పాలమాకుల సాయి గౌడ్, ఎల్లంపేట రాజు, కసాల సన్నీ గౌడ్ లు హాజరయ్యారు. ఇసాయిపెట గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# విద్యార్థులు క్రమ శిక్షనతో కూడిన విద్యను అలవరచుకోవాలి

ప్రధానోపాధ్యాయులు డి భార్గవి
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. భార్గవి అన్నారు. సోమవారం పాఠశాల నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులతో, పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ స్వపరిపాలన దినోత్సవం లో ముఖ్యమంత్రిగా యు. నందు, శాసనసభ్యులుగా బి.శివకృష్ణ , కలెక్టర్ గా యు.ప్రసన్న,జిల్లా విద్యాధికారిగా యు. ప్రసన్న, మండల విద్యాధికారిగా ఎం.పూజ, ప్రధానోపాధ్యాయులుగా ఎస్.మేఘన లు వ్యవహరించారు. స్వపరిపాలన దినోత్సవం లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శ్రీకృష్ణ గీతా మందిరం లో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందీ. ఉదయం 9 గంటలకు ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం తదుపరి కమిటీ అధ్యక్షుడు వారిచే శ్రీకృష్ణ పూజా కార్యక్రమం ప్రత్యేక పూజ నిర్వహించబడినది. అనంతరం స్వామివారికి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదములు నిర్వహించబడినది. కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు. పై కార్యక్రమానికి కమిటీ అధ్యక్షులు గడ్డం యాదగిరి ప్రధాన కార్యదర్శి పొట్టబత్తిని పురుషోత్తం వనం కృష్ణ మాచర సుదర్శన్ మాచర్ల కృష్ణ గుర్రం కొండల్ గ్రామ ప్రజలు భక్తులు ఆహ్వానం పెద్దలు పుర ప్రముఖులు పొట్టబత్తిని బాలరత్నం ఆల్మసిపేట రామకృష్ణ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పోటీ పరీక్షలో అర్హత సాధించిన యశ్వంత్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బడుగు యశ్వంత్ జాతీయ పోటీ పరీక్ష అయిన ఎన్.ఎం.ఎం.ఎస్ లో అర్హత సాధించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ దుర్గయ్య మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు విద్యార్థినీని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ చదువులో మంచి ప్రగతిని సాధించాలని సూచించారు.

# షాద్‌నగర్‌లో బీసీ మహాసభ డైరీ ఆవిష్కరణ

బీసీలు అన్ని రంగాల్లో ఎదగాలి %-% ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





తెలంగాణ బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, బీసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీ మహాసభ సమాజంలో బీసీల హక్కులను కాపాడేందుకు, వారికి రాజ్యాధికారాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్,బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాజి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్,జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ,యువత విభాగం ప్రతినిధి మంగ అశోక్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచెర్ల యాదయ్య,జిల్లా కార్యదర్శి మాధవాచారి,సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్,యువత విభాగం తాలూకా అధ్యక్షులు పాలాది శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా మీడియా ఇంచార్జ్ క్యాత్ర మోని మల్లేష్, ఢిల్లీ రమణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య ముదిరాజ్,సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు బీసీల సాధికారత కోసం బీసీ మహాసభ పోరాటం ఈ సందర్భంగా మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, జాతీయ అఖిల భారత బీసీ సంఘటన్ సమితి జాతీయ అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ నాయకత్వంలో బీసీ కులాలను చైతన్య పరచే దిశగా మహాసభ ముందుకు సాగుతుందని తెలిపారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పన కోసం బీసీ మహాసభ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో 60% బీసీల సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, రాజకీయాధికారాన్ని సాధించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని హితవు పలికారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం బీసీ హక్కుల పరిరక్షణ, రాజకీయ సత్తా పెంపు, బీసీ మహాసభ భవిష్యత్ కార్యచరణకు దిశానిర్దేశం చేసేలా కొనసాగింది.

# నేను సైతం...... సర్పంచ్ బరిలో ఉంటాను

యువ నాయకులకు అవకాశం కల్పించాలి బూర్గుల నవీన్ కుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఇప్పటికే సర్పంచి అభ్యర్థులుగా.... 8 మంది గట్టి పోటీలో ఉన్నట్టుగా సమాచారం ఉంది అయినప్పటికీ.... స్వతంత్ర అభ్యర్థిగా.... సర్పంచి. లేదా ఎంపీటీసీకి బరిలో ఉంటానని.. బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు నాయకుడు ఎక్కడినుండో రాడు ప్రజల్లో నుండే వస్తాడు అందుకే నేను ఏ పార్టీలో కాకుండా స్వతంత్ర అభ్యర్థిగా... పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను పెద్దపులి నాగారం గ్రామంలో .. పంచాయతీ పోరు మొదలైంది వేచి చూడవలసిందే....

# టీ ఫా స్కానింగ్ వైద్యాధికారులు లేక గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు :: ఎస్ డి ఎల్. విజయ్ దళపతి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



ఖమ్మం జిల్లా ప్రధాన కేంద్రమైన మాత శిశు ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో టీ ఫా స్కానింగ్ వైద్యాధికారులు లేక గర్భిణీ స్త్రీలు తీవ్ర అవస్థలు పడుతున్నారు మారుమూల గ్రామాల నుండి పేద ప్రజలు జిల్లా కేంద్రంగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రి మీదనే ఆధారపడి వస్తూ ఉంటారు కానీ హాస్పిటల్ కి వచ్చేసరికి గర్భిణీ స్త్రీలకు సంబంధించిన టీ ఫా స్కానింగ్ వైద్య అధికారులు లేకపోవటం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బయట ప్రైవేటు హాస్పిటల్ లో చూపించుకోనే స్తోమత లేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారుతెలంగాణ ప్రభుత్వం మరియు వైద్య ఆరోగ్యశాఖ తక్షణమే ఖమ్మం జిల్లా ప్రధాన కేంద్రంగా ఉండే ప్రభుత్వ మాత శిశు కేంద్ర ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు సంబంధించిన టీ ఫా స్కానింగ్ వైద్య అధికారులను తక్షణమే నియమించాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్ డి ఎల్ విజయ్ దళపతి ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# వీరభద్ర స్వామి దర్శించుకున్న శ్రీనివాస్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



కురివి లో ఉన్న వీరభద్ర స్వామి దేవస్థానంలో వీరభద్ర స్వామిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్, సిరిపోతుల శ్రీనివాస్ లు దర్శనం చేసుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇన్చార్జిగా అశోక్ సాదుల.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 10 :



కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల శివ్వంపేట మండల ఇన్చార్జిగా ఉసిరికపల్లి గ్రామానికి చెందిన అశోక్ సాదుల గారిని భారతీయ జనతాపార్టీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ సాదుల మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా గల్లి నుంచి ఢిల్లీ వరకు భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని, దేశ ప్రజలు మొత్తం నరేంద్ర మోడీ వైపే ఉన్నారని అలాగే ఫిబ్రవరి 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య గారికి మండలంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును కొమరయ్య గారికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని ఆయన అన్నారు. అలాగే కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ని శివ్వంపేట మండలంలోని పట్టభద్రులు మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్న మైల్ గోదావరి అంజిరెడ్డి గారికి వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని భారతీయ జనతా పార్టీ శివ్వంపేట మండల అధ్యక్షుడు పెద్దపులి రవి గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకన్న గారి కొండల్ రావు గారు తెలియజేశారు.

# రైతు మహాధర్నకు కేటీఆర్ తో బయలుదేరిన బోడుప్పల్ టీఆర్ఎస్ నేతలు

ప్రజా గొంతుక బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్



10 ఫిబ్రవరి 2025 బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని టిఆర్ఎస్ సీనియర్ లీడర్ మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్లో రైతు మహా ధర్నాలో పాల్గొనడానికి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారకరామారావుతో కలిసి బయలుదేరడం జరిగింది. కేటీఆర్ తో మహా రైతు ధర్నాలో పాల్గొనడానికి మంద సంజీవరెడ్డి తో పాటు మాజీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ లీడర్ మీసాల కృష్ణ, జడిగే రమేష్, కొత్త చక్రపాణి గౌడ్, రామచందర్ రెడ్డి లతోపాటు టిఆర్ఎస్ నాయకులు మాదారం రాంకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టాలెంట్ అవార్డులో మిస్టర్ తెలంగాణ అవార్డు గ్రహీత

రాంపల్లి దయారా మాజీ సర్పంచ్ డాక్టర్ గంగి మల్లేష్ ప్రజాగొంతుక న్యూస్, ఫిబ్రవరి 10, రాంపల్లి ప్రతినిధి.




మేడ్చల్ జిల్లా, కీసర మండలం, రాంపల్లి దయరా మాజీ సర్పంచ్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టాలెంట్ అవార్డులో భాగంగా మిస్టర్ తెలంగాణ అవార్డు గ్రహీత డాక్టర్ గంగి మల్లేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... సుమిత్ మీడియా, వంశీ టీవీ, మోడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన 2025 ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టాలెంట్ ఫెస్టివల్లో మిస్టర్ తెలంగాణగా అవార్డును నా సేవలకు నా శ్రమను గ్రహించి నాకు ఈ అవార్డును ఇచ్చినందుకు నేను చాలా గర్విస్తున్నానని, నేను చేసిన సేవలకు గాను, సమాజానికి తన వంతు కర్తవ్యంగాను అలాగే లాక్ డౌన్ సమయంలో చేసిన సేవలు గుర్తించి మిస్టర్ తెలంగాణ అవార్డు ఇచ్చినందుకు సుమిత్ మీడియా వారికి ధన్యవాదములు తెలుపుకుంటున్నాను, అదేవిధంగా 2015 యువరత్న, అవార్డు 2016 దళిత రత్న అవార్డు, 2018 ఉత్తమ సర్పంచ్ అవార్డు, 2023 ఉత్తమ ప్రజా ప్రతినిధి అవార్డు 2024 డాక్టర్ సోషల్ సర్వీస్ అవార్డు, 2024 బుక్ ఆఫ్ వరల్డ్ రీసెర్చ్ అవార్డు, 2025 ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ మిస్టర్ తెలంగాణ అవార్డు పొందినందుకు నేను చాలా గర్విస్తున్నానని, ఈ యొక్క అవార్డును ముఖ్య అతిథిగా విచ్చేసిన మిస్ యూనివర్స్ 2022 సృజన చేతులు మీదుగా తీసుకోవడం చాలా సంతోషకరమని అలాగే ఈ అవార్డులో భాగంగా మిస్టర్ హైదరాబాద్ అవార్డును తన కుమారుడైన గంగి శివశంకర్ అందుకున్నందుకు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నానని తెలియజేశారు.

## ఇంప్లాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీని వాస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హామీ

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్: ఇంప్లాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘటనకు సంబంధించి నూతన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఆంథోనిని కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హామీ,ఇంకెప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ మెరుగుపరుస్తామన్నారు.డ్రైవర్‌పై కఠిన శిక్ష విధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ స్కూళ్లలో నెలకొన్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు తల్లిదండ్రులతో ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తామన్నారు.టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీని వాస్ డిమాండ్లు ప్రైవేట్ స్కూళ్లలో విద్యా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి.విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం విద్యా రంగానికి నష్టమని పేర్కొన్నారు.అనుమతి లేకుండా విహారయాత్రలకు విద్యార్థులను తీసుకెళ్లే స్కూళ్లపై కఠిన నిఘా ఉంచాలి.ప్రభుత్వం వెంటనే స్పందించాలి,భారత రాజ్యాంగం కల్పించిన విద్యార్థుల హక్కులను కాలరాయే స్కూల్ యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీని వాస్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ధర్నాలు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, రఘు ముదిరాజ్, సంపత్ తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాల్సిందిగా డిమాండ్ చేశారు.

## ఘనంగా రాజేందర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



వరంగల్ నగర పరిధిలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ జన్మదిన సందర్భంగా సోమవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజును హనుమకొండ క్యాంప్ ఆఫీస్ లో కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఈర్ల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ కేకులు స్వీట్లు ద్వారా కాకుండా నిరుపేద కుటుంబాలకు అనాధ ఆశ్రమలకు అన్నదాన కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పులిచేరి రాధాకృష్ణ. ఎస్సీ సెల్ గ్రామ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్. బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్.సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవెల శీను.ఇందిరమ్మ కాలనీ ఫెస్ వన్ గొలుసుల సంతోష్ ఎస్ఆర్ నగర్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ సీనియర్ నాయకులు కోగిల సుధాకర్,దస్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రామరాజ్యం స్థాపన కై అంటూ రంగరాజన్ పై దాడి చేసిన దుండగులనుకఠినంగాశిక్షించాలి

దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయం శివనగర్ తమ్మెర భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ మాట్లాడుతూ ఈ దేశంలో దళితులను గుడిలోకి రానీయకుండా ఎంతోమంది మనువాద బ్రాహ్మణులు అడ్డుకుంటూ ఉంటే చిలుకూరి ఆలయ పూజారి రంగరాజన్ అయ్యగారు దళితున్ని తన భుజాలపై మోస్తూ గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి దేవుని వద్ద అందరూ సమానులే అంటూ గొప్ప మనసు చాటుకున్న పూజారి రంగరాజన్ గారు అంటూ తాను భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటూ దైవ సేవ చేసుకుంటున్నా రంగరాజన్ గారిపై రామరాజ్య స్థాపనకై మాకు సహకరించాలని మత పిచ్చితో భారత రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థను అవమానపరిచిన వీర రాఘవరెడ్డి మరియు అతని అనుచరులు కార్తికేయ 2 సినిమాలో వలె నల్లని దుస్తులు ధరించి రంగరాజన్ గారిపై మరియు అతని కుమారునిపై దాడి చేయడం అమానుష చర్యగా పేర్కొనడం జరిగింది ఇలాంటి మతపిచ్చి గాండ్లలను దేశ బహిష్కరణ చేయాలని విజ్ఞప్తి చేయడమైనది.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన పురస్కరించుకొని రక్తదానం చేసిన సోషల్ మీడియా వారియర్స్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



సోమవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు హైటెక్ సిటీ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించినారుతల సేమియా,సికెల్ సెల్ వ్యాధిగ్రస్తులు బ్లడ్ లేక ఇబ్బందులు పడుతున్నామని ఎంపి గడ్డం వంశి క్రిష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎంపి గడ్డం వంశి క్రిష్ణ సోషల్ మీడియా వారియర్స్ సుమారు వంద మంది రక్తదానంలో పాల్గొన్నారు నిరుద్యోగ యువత కి ఉపాధి, కార్మికుల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి గడ్డం వంశి క్రిష్ణ. అని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్ల సాధనకు ఢిల్లీలో ఎన్పీఆర్డి మహాధర్నా

**"సబ్ కే సాత్, సబ్ కా వికాస్ అంటున్న మోడీకి... వికలాంగుల వికాస్ కనబడదా?. కేంద్ర బడ్జెట్లో 5% వాటా దివ్యాంగులకు కల్పించాలి.5 వేలు పెన్షన్ పెంపు, అంత్యోదయ కార్డులు, ఉపాధి హామీ, రైల్వేలో రాయితీ కల్పించాలి. ఢిల్లీలో జంతర్ మంతర్ చౌక్లో మహాధర్నాలోవికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్**

**ప్రజా గొంతుక /షాద్ నగర్ ప్రతినిధి:-**








దేశవ్యాప్తంగా వేలాదిమంది వికలాంగులు తమ హక్కుల సాధన కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేషనల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ది రైట్స్ ఆఫ్ ది డిసేబుల్డ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.వారు ప్రధానంగా పెన్షన్ హక్కుగా చట్టబద్ధత, కేంద్రం వాటా రూ. 5,000 పెంపు, ఉపాధి హామీ పథకంలో ఉద్యోగాలు, అంత్యోదయ రేషన్ కార్డుల కేటాయింపు, బడ్జెట్‌లో 5% నిధుల కేటాయింపు వంటి డిమాండ్లను ప్రస్తావించారు.ఈ ధర్నాకు సీపీఎం ఎంపీలు జాన్ బ్రిటస్, శివదాసన్, రహీమ్, డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ, సీపీఐ ఎంపీ వికాస్ రంజన్, టీఎంసీ ఎంపీ మౌషన్ నూర్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జావెద్ అలీఖాన్, ఇండియన్ ముస్లిం లీగ్ ఎంపీ హరీష్ బిరెన్, ఇతర పార్లమెంట్ సభ్యులు మద్దతు తెలిపారు. వికలాంగుల హక్కుల సాధన కోసం పార్లమెంట్‌లో కేంద్రాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.....2011 జనగణన ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారని చెబుతున్న కేంద్రం, డబుల్‌ఎచ్‌ఓ లెక్కల ప్రకారం 16% జనాభా వికలాంగులేనని నిర్లక్ష్యంగా చూస్తోందని వక్తలు మండిపడ్డారు.2012 నుంచి కేంద్ర పెన్షన్ వాటా కేవలం రూ. 300గానే కొనసాగుతోంది. పెరుగుతున్న ధరలకు ఇది సరిపోదని, దీన్ని రూ. 5,000కు పెంచాలని డిమాండ్ చేశారు.ఇందిరా గాంధీ వికలాంగుల పెన్షన్ కేవలం 3.8% మందికే వర్తింపచేయడం సరికాదని, ఇది అందరికీ వర్తించేలాచేయాలని కోరారు.సుగమ్య భారత్ అభియాన్ కోసం బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం కేంద్ర ప్రభుత్వ అసమర్థతను బయటపెడుతోందని విమర్శించారు.కేంద్ర బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం కేవలం 0.025% కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.పెన్షన్ చట్టబద్ధత కల్పించి, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రూ. 300 మాత్రమే ఇస్తోంది. ఇది రూ. 5,000కు పెంచాలి.వికలాంగులకు ప్రత్యేకంగా అనువైన పనులను గుర్తించి ఉపాధి హామీ పథకంలో 200 రోజుల పని హామీ ఇవ్వాలి. అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలని, వివాహ స్థితిని పరిగణనలోకి తీసుకోకుండా అందరికీ రేషన్ కార్డులు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ప్రత్యేక నిధుల కేటాయింపుకు 2025-26 కేంద్ర బడ్జెట్‌లో 5% నిధులు వికలాంగుల సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. రైళ్లలో రాయితీ పునరుద్ధరణ కల్పించి రాయితీలను తిరిగి అమలు చేయాలి. తమిళనాడు, మహారాష్ట్ర మాదిరిగా ప్రత్యేక విద్యా విధానం రూపొందించాలి.పారా క్రీడల ప్రోత్సాహం కోసం వికలాంగుల క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం కల్పించాలి. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు పెంపొందించి పార్లమెంట్‌లో చట్టం ద్వారా వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి. 2016 ఆర్పిడి చట్టం, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, యూ ఎన్ ఒప్పందాలు పటిష్ఠంగా అమలు చేయాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లుకు బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి. "మోడీ ప్రభుత్వానికి పెట్టుబడిదారులంటే ప్రేమ, కానీ వికలాంగులపై దయ కూడా లేదా?" అంటూ వక్తలు మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. పెన్షన్లు పెంచాలని ప్రశ్నిస్తే "సామర్థ్యమైన భారత్" అంటూ హక్కులను కాలరాస్తున్నారన్నారు. మోడీ పాలనలో కేటాయించిన నిధుల్లో 2020-21లో 64%, 2021-22లో 86%, 2022-23లో 79%, 2023-24లో 93% నిధులు విడుదల కాకపోవడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు.వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుంటే ప్రతి రాష్ట్రంలో ఆందోళనలతో పాటు, పార్లమెంట్‌లోనూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "సబ్ కే సాత్, సబ్ కా వికాస్ అంటున్న మోడీకి వికలాంగుల వికాస్ కనబడదా?" అని ప్రశ్నించారు. తమ హక్కులు నెరవేర్చకపోతే వికలాంగుల హక్కుల సాధన కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలొ ఎన్ పి ఆర్ డి జాతీయ ఉపాధ్యక్షులు జాన్సీ రని,శ్యామ్య గంగూలీ,కోశాధికారి చక్రవర్తి, సహాయ కార్యదర్శి రిషికేష్, కేంద్ర కమిటీ సభ్యులు కే వెంకట్, ఆర్ వెంకటేష్,జె రాజులతో పాటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి స్వామి, అరిఫా, ఉపేందర్, కాషాప్ప, సహాయ కార్యదర్శులు దశరథ్, బాలేశ్వర్, గంగాధర్,రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశన్న గారి భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదు

వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్


ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే తిరుగుబాటు తప్పదని వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ ఇంచార్జి తుమ్మరపల్లి రమేష్ అన్నారు.ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాలతోటి త్యాగాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పడంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపి అధికారంలో రావడానికి ఉద్యమకారుల కృషి ఎనలేనిదని.విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడచినప్పటికీ నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని జూన్ రెండు వరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

## విద్యుత్ షాక్ కి గురైన బాధితుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల మండలం లోని జోగన్ పల్లి గ్రామం లో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురైన కొండూరి శ్రీధర్(30) మరియు తేలు మనిదీప్ (14)లను సోమవారం రోజున కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పరామర్శించారు... తేలు మణిదీప్ ఆపరేషన్ నిమిత్తం ఇప్పటివరకు సుమారు 30 లక్షల వరకు ఖర్చయిందని భాధిత కుటుంబ సభ్యులు తెలుపగా, జువ్వాడి నర్సింగరావు స్పందిస్తూ ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ పెద్ద మొత్తంలో మంజూరు చేయించడానికి కృషి చేస్తూ, విద్యుత్ ఘూతానికి గురైన వారి రెండు కుటుంబాలకు అండగా ఉండాలని భరోస ఇచ్చారు....ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమండ్ల సత్యనారాయణ,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు బలవంత రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదూ గంగాధర్, బద్దం గౌతం రెడ్డి, బద్దం నారాయణ ,ఇంద్రాల అశోక్, తేలు రాజ్ కుమార్, పోతవేని శేఖర్,దులూరి రాజేశం,పెండ్యాల రవి ,ముత్యపు రాజ శేఖర్,నక్క నర్సయ్య,ఇంద్రాల రాజ నర్సయ్య , తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న శివాలయం కూల్చివేత

శివాలయ పునర్నిర్మాణానికై కంకణ బద్ధుడైన కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది, (ఫిబ్రవరి 10):



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని నవాబుపేట గ్రామంలో గల 200 ఏళ్ల నాటి శివాలయం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నది.ఆ శివాలయం పునర్నిర్మాణానికై మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ భర్త రత్నాకర్ రెడ్డి గ్రామస్తుల సహకారంతో శిథిలావస్థలో ఉన్న శివాలయాన్ని కూల్చివేసి,నూతన శివాలయం పునర్నిర్మాణానికై కంకణ బద్ధుడైనాడు.కాగా సోమవారం రోజున భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నూతన శివాలయానికి భూమి పూజ చేసి, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా శివాలయం గుడి నిర్మాణానికై ఎంతో శ్రమిస్తున్న కసిరెడ్డి రత్నాకర్ రెడ్డిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు.



## మొగుళ్లపల్లి ముదిరాజ్ సంఘం వనం కూము పెద్దగా చెక్క శ్రీదర్ ఏకగ్రీవం

ప్రజా గొంతుక న్యూస్/జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిది: (ఫిబ్రవరి,10)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి ముదిరాజ్ సంఘం వనం కూము పెద్దమనిషిగా చెక్క శ్రీధర్ ను సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన చెక్క శ్రీధర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ముదిరాజ్ సంఘం వనం కూము సభ్యులకు చెక్క శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో బాలుడు మృతి..

ప్రజాగొంతుక (పాపన్నపేట)




విద్యుత్ షాక్ తో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధాక్యాతండా గ్రామ పంచాయతీ పరిధి ధనూజ తండాలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...మండల పరిధిలోని నర్సింగరావుపల్లి తండాకు చెందిన కేతావత్ లక్ష్మణ్ పెద్ద కొడుకు అనిరుధ్ (5) ఆదివారం లక్ష్మణ్ బావమరిది నిశ్చితార్థం నిమిత్తం ఇదే మండలం ధనుజాతండాకు వెళ్లారు.అనిరుధ్ స్పీకర్ బాక్సుల ఆటో వద్ద ఉన్న ఓ వైర్ ను చూడకుండా దానిపై కాలు పెట్టడంతో విద్యుత్ షాక్ కు గురై కిందపడ్డాడు.వెంటనే అక్కడే ఉన్న కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

ఎకార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య

ప్రజా గొంతుక న్యూస్/జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాలు బిఆర్ఎస్ సర్పంచులు గెలవాలని కార్యకర్తలకు మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య,చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్,జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డిలు దిశా నిర్దేశం చేశారు.మండలంలోని గుండ్ల కర్తి, గణేష్ పల్లి,మరియు,ఇప్పలపల్లి గ్రామాల్లో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకుబిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్నికలు అతి దగ్గరలో వస్తున్నందున కార్యకర్తలు అందరూ కష్టపడి బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలనిఈ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుతో అధికార పార్టీకి బుద్ధి చెప్పాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలు దేనని మండల పార్టీ అధ్యక్షులు బల్గురు తిరుపతిరావు,మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కోడారి రమేష్ అన్నారు .ఇప్పలపల్లి నూతన కమిటీ....గ్రామ అధ్యక్షులుగా ఆకుతోట తిరుపతి,ఉపాధ్యక్షులుగా సరి గోమ్ముల రాజు,బైరగుని రాజేందర్,ప్రధాన కార్యదర్శి గడ్డి మల్లయ్య,సహాయక కార్యదర్శి ముద్రకోలా మొగిలి,కోశాధికారి శ్రీపతి చంద్రమౌళి,సంయుక్త కార్యదర్శి బండి నరసయ్య, ప్రచార కార్యదర్శి కొండ్ర మల్లయ్య లను ఎన్నుకున్నారు.గణేష్ పల్లి నూతన కార్యవర్గం....అధ్యక్షునిగా కోడగాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు,గుమ్మడేల్లి రవి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గపూర్,యూత్ అధ్యక్షునిగా ఎర్రబాటి తిరుపతిరావు,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సల్మాన్, ఉపాధ్యక్షులు వంగ రమేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్ల ఫోరం మాజీ మండల ఉపాధ్యక్షులు దానబోయిన రాములు,గ్రామ అధ్యక్షుడు చీలిక సురేష్,మాజీ సర్పంచ్ బద్దం జైపాల్ రెడ్డి,కురికల తిరుపతి, మాజీ ఎంపిటిసి బైరవని లవన్న,సొసైటీ డైరెక్టర్ మెట్టు వెంకటస్వామి,నాయకులు సప్పిడి సంపత్,మరియు గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి యొక్క ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బేకరీ, స్వీట్ హౌస్ మరియు పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారుగా 16000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది.వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణాల వద్దనే తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు స్వయంగా అందించాలని తెలియజేశారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుననీ తెలిపారు..ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది జగదీష్, రాజు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలకు రిజర్వేషన్ పెంచండి:అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)




బేడ బుడగ జంగాలకు 1%రిజర్వేషన్ నుండి 3%శాతానికి పెంచాలని కోరుతూ సోమవారం నాడు రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈసందర్భంగా బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు చిత్తారి నర్సింలు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో బుడగ జంగాలకు మొదటి ప్రాధాన్యతలో ప్రభుత్వం ఇచ్చిన వర్గీకరణను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.వర్గీకరణ 2011 ప్రకారం జరిగిందని,2024 ప్రకారం బుడగ జంగాల సంఖ్య రెండు లక్షలకు పైగా ఉంటుందన్నారు.మిగిలిన 14 కులాల సంఖ్య ఒక లక్ష యాభై వేలపైన ఉంటుందన్నారు. మొత్తం సుమారు నాలుగు లక్షల పైన ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షుడు దాదయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు మోతె బుజంగం,బుడగ జంగాల రాజకీయ కార్యదర్శి విభూతి నర్సింహులు,జిల్లా నాయకులు వానర సాయిలు,రామయపల్లి మాజీ సర్పంచ్ నారాయణ,పి. రాజు,బాజమల్లేష్,సంకు శభాష్,తూర్పాటి నర్సింలు, జిల్లాలోని భారీ సంఖ్యలో బుడగ జంగాలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యలకు హాజరైన ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక ఫిబ్రవరి 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలంలో పలు శుభకార్యలలో పాల్గొన్న అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ముందుగా చాపరాలపల్లి గ్రామంలో రామాలయం లో శంకుచక్రాల పునః ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి.గుట్టగూడెం గ్రామంలో సున్నం రాజు కృష్ణవేణి దంపతుల కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.మండల కేంద్రంలో బిక్షపతి మనవడి బారసాల వేడుక మరియు మూక మామిడి గ్రామంలో తమ్మిశెట్టి జానీబాబు మనవడి బారసాల వేడుకలలో పాల్గొని చిన్నారులను దీవించారు.జగన్నాధపురం గ్రామంలో కొబ్బరిపాడు గ్రామానికి చెందిన కోండ్రు అశోక్ నూతనంగా నిర్వహించబోయే ఆర్యన్ హెయిర్ స్టైల్ షాప్ నీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతయ్య గూడెం మాజీ సర్పంచ్ కారం సుధీర్ నాయకులు గాడి తిరుపతిరెడ్డి,శనగపాటి రవి,సురభి రాజేష్,సాయి మరియు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అడ్వకేట్ అల్లె రాము కు సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అల్లె రాము ఇటీవల బార్ అసోసియేషన్ లో సభ్యత్వం పొంది కోర్టులో అడ్వకేట్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పద్మశాలి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ముల్క ప్రసాద్ సోమవారం అడ్వకేట్ అల్లె రాము ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం..నిబంధనలు ఇవే..

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)





: వరంగల్ తూర్పు 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకొట్ల యాకుబ్ మాట్లాడుతూ....సర్వే సమయంలో స్థలం చూసిన చోటే నిర్మించాలి.ముగ్గు పోసుకున్నక గ్రామ కార్యదర్శి చెబితే ఫోటోలు తీసి జియో ట్యాగింగ్ చేస్తారు.400 చదరపులు అడుగులు కంటే తక్కువగా నిర్మాణం చేపట్టొద్దు. పునాది పూర్తయ్యాక తొలి దశలోరూ..లక్ష జమ చేస్తారు.8ట్రాక్టర్ల ఇసుక ఫ్రీగా ఇచ్చి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా సిమెంటు స్టీలు తక్కువ ధరకు అందేలా చూస్తారు.ఇంటి నిర్మాణం పూర్తి అయ్యే దశని బట్టి ఏఈ/ఎంపీడీవో లు నగదు సిఫారసు చేస్తారు.

# గ్రామీణ వైద్యులను అన్ని విధాలుగా ఆదుకొనే బాధ్యత ప్రభుత్వానిదే

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




గ్రామీణ వైద్యుల (ఆర్ఎంపి,పిఎంపి ) పై జరుగుతున్న దాడులను అరికట్టాలని సోమవారం నాడు హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులకు మద్దతుగా యాదాద్రి భువనగిరి నుంచి మద్దతు తెలియజేస్తూ మెడికల్ విద్యార్థిలు ఈర్ల రాహుల్ తిగుళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల పై దాడులను ఆపాలని, ప్రభుత్వం ఎన్నిక సమయంలో మేనిపెస్టో లో చెప్పిన విదంగా వారికీ ప్రభుత్వం నుండి సర్టిఫికెట్లు మరియు వారికీ బతుకు భరోసా కల్పిస్తామని చెప్పిన విదంగా గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని వారి బ్రతుకు మీద,వారి పొట్టలు కొట్టద్దని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

ప్రజా గొంతుక( మెదక్ ప్రతినిది)

సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పిడి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.



# అక్రమ ఇసుకను సీజ్‌చేసినరెవిన్యూఅధికారులు


ప్రజా గొంతుక ఫిబ్రవరి 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలోని సీతారామపురం గ్రామపంచాయతీ పరిధిలో గల వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుంది అని సమాచారంతో వెళ్లి అక్రమ ఇసుక నిల్వలను స్వాధినపరుచుకున్న రెవిన్యూ అధికారులు.సోమవారం నాడు విశ్వాసనీయ సమాచారం మేరకు తహసిల్దార్ ఆదేశాల ప్రకారం మండల గిర్థావర్ బాదావత్ భద్రు.ఇసుక నిల్వల ప్రదేశానికి వెళ్లి తనిఖీ చేయగా సుమారు 7 ట్రాక్టర్ల అక్రమ ఇసుక ట్రిప్పులు నిల్వలను గుర్తించి.అక్రమ ఇసుక నిల్వల విషయాన్ని తాసిల్దార్ కి తెలియపరచి,ఆ ఇసుకను తహసిల్దార్ కార్యాలయానికి ఒక లారీ సహాయంతో తరలించరు.

# మహా వడి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక పెబ్బేరు : పెబ్బేరు మున్సిపల్



7 వ. వార్డు మాజీ కౌన్సిలర్ ఎల్ల స్వామి, శివ స్వామి మాల ధారణ చేసిన సందర్భంగా వారి స్వగృహం లో ఏర్పాటు చేసిన మహా వడి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఏ బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయ్ వర్ధన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, జిల్లా బీసీ సెల్ నాయకులు బురమోని రాములు యాదవ్, మండల సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధుల అనాథ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయం

డిఎస్పీ జి,రవి ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 10) సూర్యాపేట :

వృద్ధుల అనాథ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ రోడ్డులో అమ్మనాన్న గ్రామ సేవా సమితి ఆనాథ ఆశ్రమం ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులను పట్టించుకోలేని రోజుల్లో ఇలాంటి అనాథ ఆశ్రమం ఏర్పాటు చేసి చేరదీయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు పెద్దపోలు నిర్మల పుల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఏరియా ఆసుపత్రి ముందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి10 (ప్రజాగొంతుక):

కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆసుపత్రి ముందు పేషంట్ కేర్ , శానిటేషన్, సెక్యూరిటీ ఉద్యోగులు సోమవారం ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో గత 4 రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నామని ,ఏజెన్సీ నిర్వాహకులు జీతాలు సమయానికి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, కుటుంబాన్ని పోషించుకోవడా నికి అప్పులు చేశామని,రెక్కాడితే డొక్కాడని మాకు ప్రభుత్వం వెంటనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారు ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, యం.రాజు, సిద్ధి రాములు, సుబ్రమణ్యం, చేన్నమ్మా, అమృత, మానేమ్మ, మహ్మద్ అభేద్, మంజు, ఎం. రమ, నవ్య, సుజాత, మల్లీశ్వరి, బి. లక్ష్మి, ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మృతి

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు కవ్వంపల్లి అనిల్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన అనిల్ సేవలు మర్చిపోలేమ న్నారు వీరి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు నాయకులు బాపయ్య బాసంపల్లి వినోద్ పోచయ్య పొన్నాల అనిల్ కుమార్ బాసంపల్లి రాజేష్ మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి ఎలిగేడు మాజీ ఉపసర్పంచి కె వెంకటేశ్వరరావు రాజనర్సయ్య శాంతిరెడ్డి బుర్ల సత్యములు అనిల్ కు శ్రద్ధాంజలి ఘటించారు

# అంగరంగ వైభవంగా శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో ఆదివారం రాత్రి శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవాలయ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమం చూడడానికి వివిధ గ్రామాల నుండి భక్తులు ప్రజలు భారీగా తరలి వచ్చారు. కళ్యాణం చూసి స్వామి వారిని మనసారా తలచుకొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.దేవాలయ కమిటీ వారు స్వామి వారి కళ్యాణ కార్యక్రమాలకు ఏర్పాట్లు ఘనంగా చేశారు. భక్తులతొ ఆ ప్రదేశం అంత నిండిపోయింది. స్వామి వారి కళ్యాణ కార్యక్రమం భక్తులు కనులరా వీక్షించి ధన్యులైన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మునుకుంట్ల వెంకటేష్ గౌడ్ నూనె సహదేవ యాదవ్ దోసపాటి అశోక్ గౌడ్ మాజీ దేవాలయ చైర్మన్ రోశనగారి అశోక్ గౌడ్ దేవాలయ మాజీ డైరెక్టర్ మెట్టు మహేందర్ రెడ్డి గట్టు మల్లేష్ సిలివేరు నరేష్ మరియు దేవాలయ కమిటి,ఉత్సవ కమిటీ, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మండలంలోని రాజ్ పల్లి, హవేలీ ఘన్పూర్ మండలంలో మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై అభ్యంతరాలు తెలపాలని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)

సోమవారం మెదక్ మండలం రాజ్ పల్లి, హవేలీ ఘన్పూర్ మండలం మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో భాగంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల అభ్యంతరాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, మద్దుల వాయి రాజ్ పల్లి పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసుకోవడం జరిగిందని మద్దుల వాయు (08) పోలింగ్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, 8 వార్డులు ఉన్నాయని 189 పురుష ఓటర్లు ఉండగా, 231 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. రాజ్ పల్లి లో (10) వార్డులకు గాను (10) పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయగా 959 పురుష ఓటర్లు ,1097 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు పొలిటికల్ పార్టీలు పోలింగ్ స్టేషన్ కు సంబంధించిన అభ్యంతరాలు తెలపాలని ఈ సమావేశం ద్వారా అడిషనల్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి,నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ లో ఫిబ్రవరి 12న జిల్లా కమిటీ పాస్టర్ల సమావేశం

పాస్టర్లు దైవజనులు పాల్గొని విజయవంతం చేయాలి పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్




సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టీజేఏ ప్రెస్ క్లబ్ నందు సోమవారం నిర్వహించిన పాస్టర్ల సమావేశములో పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు వర్కింగ్ ప్రెసిడెంట్ యెహోషాపాతు,సైధా నాయక్, నందిపాటి శ్రీను లతో కలిసి మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 12 న సూర్యాపేట జిల్లా పాస్టర్స్ యొక్క ఆత్మీయ సమావేశం హుజూర్ నగర్ పట్టణంలోని సీయోను షాలెం ప్రార్థన మందిరం నందు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా పరిదిలోని 4 నియోజక వర్గాల నుండి ఆత్మీయ దైవజనులు పాల్గొనుచున్నందున ఇట్టి కార్యక్రమమునకు నియోజక వర్గంలోని దైవసేవకులు అందరూ పాలుపొంది క్రైస్తవ సమస్యలపై అందరూ గలమెత్త వలసిన సమయం ఆసన్నమైనది కావున హుజూర్ నగర్ నియోజక వర్గంలోని ఏడు మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాలూపొంది కార్యక్రమమును విజయవంతం చేయగలరని పాస్టర్స్ ఫెలోషిప్ నియోజక వర్గ అధ్యక్షులు శామ్యూల్ గుండు పిలుపు నిచ్చారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన హుజూర్ నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీ

అధ్యక్షులు : రెవ మీసా దేవసహాయం ప్రధాన కార్యదర్శి : పాతకోటి దేవదానం,
హుజూర్నగర్ నియోజకవర్గ కమిటీనీ ప్రకటించిన జిల్లా అధ్యక్షులు రెవ.డా.జి. డేవిడ్ రాజు,
జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్: బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 10) సూర్యాపేట:



హుజూర్నగర్ మున్సిపాలిటీ పట్టణ జిల్లా కేంద్రం లోని జిల్లా ఉపాధ్యక్షులు రెవ. అన్నేపాక రవికాంత్ హెూప్ పెంతుకోస్తు చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జి. డేవిడ్ రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్,జిల్లా కార్యదర్శి రెవ. మాతంగి పీటర్, రెవ. డా. జి ఆర్ అబ్రాహాము,గౌరవ సలహాదారులు రెవ. మేడి పౌల్,రెవ. రెమిడాల రూబెన్,బొక్క ఏలీయా రాజు,రెవ. వి. యెషయా,రెవ. జలగం జేమ్స్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్,రెవ డి. జాన్ ప్రకాష్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా సీనియర్ పాస్టర్ రెవ. మీసా దేవసహాయం,వర్కింగ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, కరుణాకర్ రెడ్డి లు,ఉపాధ్యక్షులు పోలకట్ల ధర్మయ్య,ప్రధాన కార్యదర్శి పాతకోటి దేవదానం, రెవ.బత్తుల జ్యోయల్, సహాయకార్యదర్శి గా జాషువా నాయక్,గోపి, కోశాధికారిగా పెదపంగా ఆమోస్, సొలొమోను రాజు లు గౌరవ సలహాదారులు పాస్టర్ శ్యామ్ సుందర్ ( రేవురు ) లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మీటింగ్ లో హుజూర్నగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల దైవజనులు 100 మంది పైగా పాల్గొనీ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కమిటీ సభ్యులు రెవ ఉటుకూరి రాజు, తలకప్పల సుధాకర్,రెవ. కందుకూరి కృపదానం లు పాత రెండు కమిటలను రద్దు పరచి అందరి ఏకభిప్రాయంతో ఈరోజు రెండు కమిటీలను ఒకటిగా చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ అధ్యక్షులు మీసా దేవసహాయం మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న పాస్టర్స్ అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ క్రైస్తవుల అభివృద్ధి కొరకు అందరిని కలుపుకొని ముందుకేలతనని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మండల అధ్యక్షులు రెవ. పాపగంటి హనోక్ పీటర్, ప్రధాన కార్యదర్శి పాతకోటి జాషువా,నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఆర్. దానియేలు,రెవ తలకప్పల దయాకర్, పొనుగోడు పౌల్, మీసాల జేమ్స్, ముండ్ల జాకబ్,దేవా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి10 (ప్రజాగొంతుక):




మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం రోడ్డులో సత్యలక్ష్మి నగర్ కాలనీ వద్ద మంజీర మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడంతో వెంటనే చేపట్టిన పైప్ లైన్ పునరుద్ధరణ పనులను, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కు పరిశీలించారు. ఈ సందర్భంగా %రూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు అవడం వలన ,వాటి జీవిత కాలం తగ్గడం వలన, కరెంట్ అన్ ,ఆఫ్ చేసే క్రమంలో గల సమయంలో గ్యాస్ వాయువు ఏర్పడి పగిలిపోవడం జరుగుతుందని, ఇటువంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటామని, ఇట్టి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని, పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. మంచినీటి సరఫరా లో ఇబ్బంది ఎదురైనది అని, జలమండలి, జోహేసీఎంసీ ,ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకొని పైప్ లైన్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్సు వాహనంలో ప్రసవం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఫిబ్రవరి 10:-



108 అంబులెన్సులో సుఖప్రసవం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన నస్రిన్ బేగానికి పురిటి నొప్పులు రావడంతో పిహెచ్సి వీపనగండ్లకు వెళ్లారు అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వనపర్తి ఎం సి హెచ్ హాస్పిటల్ కి రిఫరల్ చేయగ చిన్నంబావి మండల 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గం మధ్యలో ప్రసవించి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు టెక్నీషియన్ నరేందర్, పైలట్ రవి, ఆశ వర్కర్ పార్వతి, తెలిపారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందిని అభినందించారు.

# చేతి పంపు బోరు మాయ

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఫిబ్రవరి 10:-




చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామంలో ఐదవ వార్డులో ఉన్నటువంటి ప్రజల దహార్తిని తీర్చే చేతిపంపు బోరును తొలగించి నేటికి నెల రోజులు అవుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కాలనీ ప్రజలు స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శికి, స్పెషల్ ఆఫీసర్ కు, ఎంపీడీవో కు, ఫిర్యాదు చేసి గత కొన్ని రోజులు అవుతున్న బోరింగును అక్రమంగా తొలగించి ఇంకుడు గుంత చేసిన అధికార పార్టీ వ్యక్తిపై అతనికి సహకరిస్తున్న అధికార పార్టీ నాయకుని కి అధికారులు భయపడుతున్నారు. మేము అడిగితే రెండు రోజుల్లో పునరుద్ధరిస్తాం అని చెబుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసి ఇరవై రోజుల అవుతున్న ఎలాంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టకుండా కేసింగ్ పైపు పెట్టి మరమ్మతులు చేస్తున్నారని చెబుతున్నారు తప్ప యధావిధిగా బోరు పనిచేసే విధంగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు బోరును యధావిధిగా పునరుద్ధరించకుంటే చిన్నంబావి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని కాలనీ ప్రజలు ప్రెస్ మీట్ లో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, తగరం నరసింహ, బిజెపి నాయకులు, చల్ల మధు, రాజు, లంకపల్లి వినోద్, సాయికుమార్, రమేష్, శీను, జీవన్, వీరితోపాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు. కాంగ్రెస్ పార్టీ గతంలో పదివేల రూపాయలున్న రైతుబంధును తాము అధికారంలోకి రాగానే ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 చెల్లిస్తామని ప్రకటించింది కౌలు రైతులకు కూడా భరోసా పథకం కింద వర్తింప చేస్తామని నమ్మబలికిందనీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు అన్నారు. రైతులకు ఇచ్చే సహాయాన్ని రేవంత్ సర్కార్ 14 నెలల కాలంలో ఒక్క పంటకు కేసిఆర్ కాలంలో లాగానే 5000 చెల్లించి రెండు పంటల పైసలకు ఎగనామం పెట్టింది ఇలా రైతు వ్యతిరేక విధానం అనుసరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రానున్న కాలంలో నడుమును విరగడం ఖాయం రేవంత్ రెడ్డి ఆరు గారంటీలను అమలు చేయాలని రైతాంగం పండించిన పంటలకు ముఖ్యంగా మిర్చికి కింటాకు 25 వేల రూపాయలు చెల్లించాలని రైతులు కూలీలతో దండుపేట గ్రామంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోగ్రస్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అరుణోదయ జిల్లా నాయకులు కొండలరావు. పి.ఓ.డబ్ల్యు జిల్లా నాయకురాలు ఇరుప సమ్మక్క డివిజన్ కమిటీ సభ్యురాలు సూర్యకాంతం కోట నాగమణి. తదితరులు పాల్గొని మాట్లాడారు.

# రైల్వే ఫోర్టర్స్ ని గ్యాంగ్ మెన్ లుగా పర్మినెంట్ చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

వరంగల్ రైల్వే పోర్టర్స్ కి ఈసారి జరిగిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల లో రైల్వే కూలీలకు చుక్కెదురైంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2008 సంవత్సరం లో రైల్వే కూలీలను గ్యాంగ్ మెన్ గా ఫోర్త్ గ్రేడ్ ఎంప్లాయిస్ గా తీసుకున్నారు. అదే జీవో ప్రకారం కొంత కాలంగా బిజెపి గవర్నమెంట్ వీరికి కూడా గ్యాంగ్ మెన్ గా ప్రకటిస్తామని చెబుతున్నారు. కానీ చెయ్యడం గుర్తించడం లేదు ఇదే పరిస్థితి కొనసాగితే రైల్వే కూలీలు కుటుంబాలతో సహా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుంది. కావున వారి యందు దయతలిచి వాళ్లను పర్మినెంట్ గ్యాంగ్ మెన్ లుగా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కూలీలకు ఎక్స్ లెటర్లో లిఫ్టులు పడటం వలన జీవనోపాధి ఉండడం లేదు రైల్వే కూలీలను ఇప్పటికైనా గ్యాంగ్ మెన్ గా గుర్తించి 2008 సంవత్సరం జీవో ప్రకారం వారికి తగిన న్యాయం చేసి వారికి జీవనోపాధి కల్పించి తగిన న్యాయం చేయాలని రైల్వే కూలీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.



# బొమ్మకూర్ పంప్ హౌస్ నుండి బచ్చన్నపేటకు నీళ్లు విడుదల...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు బొమ్మకూరు పంప్ హౌస్ నుండి కన్నబోయిన గూడెం డ్యామ్ లోకి నీటినీ విడుదల చేయించిన బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ,చేర్యాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మకూరు పంప్ హౌస్ నుండి కన్నెబోయిన గూడెం డ్యామ్ మీదుగా బచ్చన్నపేట మండలంకు నీళ్లు రానున్నాయని తెలియజేశారు. రైతన్నల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించి,నీళ్లు విడుదలకు కృషి చేసిన



కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, అల్వాల ఎల్లయ్య ,మట్టి బాలరాజు, గిద్దల రమేష్,ఎండి స్మైల్ ,కర్ణాకర్ రెడ్డి , బోయినికొండ స్వామి,కరుణాకర్ ,అఖిల్ మాల, శ్రీకాంత్ ,నిక్కీ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య నమస్కారాలు పోటీలో రాష్ట్రస్థాయి

## ప్రథమ బహుమతి పొందిన హాసిని



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆదివారం రోజు సిద్దిపేటలో జరిగిన శత సహస్ర సూర్య నమస్కారాలు రాష్ట్రస్థాయి పోటీ లలో అండర్ 25 విభాగంలో ఆలింపూర్ గ్రామానికి చెందిన హాసిని 1232 రౌండ్స్ సూర్య నమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి గెలుపొందింది 11 ఏళ్ళ ఉన్న ఈ బాలిక సిద్దిపేట కేంద్ర విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతున్నది తల్లిదండ్రులు భార్గవి గణేష్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరోవైపు యోగా శిక్షకుడిగా రాణిస్తూ తను కూడా పోటీలలో పాల్గొని 760 రౌండ్లు సూర్య నమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి 10వ స్థానంలో నిలిచారు తండ్రీ కూతురు ఇద్దరు రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు మార్లు ముందంజలో నిలిచారు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం తన లక్ష్యమని హాసిని వివరించారు ఈ సందర్భంగా ఆలింపూర్ మాజీ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్ ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతిభాస్కర్, కొడవటూరు దేవస్థానం కమిటీ డైరెక్టర్ మంతపూర్ రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, పెదపాటి కరుణాకర్ రెడ్డి, ఎండి నజీర్ ,పారుపల్లి పరమేశ్వర్ మరియు గ్రామస్తులు తండ్రి కూతురును అభినందించారు.

# యువకుడిని అభినందించిన శివకుమార్ గౌడ్...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన పాత కోటి నితిన్ తండ్రి మల్లేశం ఆదివారం రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన జూనియర్ బాడీ బిల్డర్ బిల్డింగ్ ఫిట్నెస్ లో నేషనల్ లెవెల్ లో మూడో 3 ర్యాంక్ సాధించిన గాను అతనితో ఫోన్లో మాట్లాడిన కోడూరు శివకుమార్ గౌడ్. అతి చిన్న వయసులో నేషనల్ లెవెల్ లో మూడో ర్యాంకు సాధించినందుకు గాను అతనిని అభినందించాడు. కొన్నే గ్రామనికి పేరు తెచ్చినందుకు చాలా గర్వంగా ఉందని తెలిపాడు యువత నితిన్ ను ఆదర్శంగా తీసుకుని మత్తు వ్యసనాలకు బానిస కాకుండా ఖాళీ సమయాల్లో ఇలాంటి జిమ్ము అలవర్చుకుంటే ఫిట్నెస్ తో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు నితిన్ కూడా జనగామ పవర్ జిమ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# 108 అంబులెన్స్ వాహనం తనిఖీ....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలానికి కేటాయించిన 108 అంబులెన్సు ను నల్గొండ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసిరుద్దీన్ మరియు జనగామ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ తనిఖీ నిర్వహించి అంబులెన్స్ పరికరాలను వాటి పనితీరును పరిశీలించి వేసవి కాలంలో రాబోయే ఎండ వేడి మరియు డీహైడ్రేషన్ గురించి తగిన సూచనలు సలహాలు ఇచ్చి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలి అని తగినటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఐస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఎంటి శిరీష, మరియు పైలెట్ సురేష్ లకు వివరించడం జరిగింది.

# కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి ని జయప్రదం చేయండి



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 10 (ప్రజాగొంతుక): యంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యుడు,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పిబ్రవరి 14 నుండి 21 వరకు జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి మియాపూర్ టేక్ నరసింహ నగర్ లో సోమవారం కరపత్రం విడుదల చేశారు. అనంతరం వనం సుధాకర్ మాట్లాడుతూ... ఎంసిపిఐ(యు)పొలిటి బ్యూరో సభ్యులుగా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్యంతో బాధపడుతూ 2022ఫిబ్రవరి 14న అమరులైన కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి 3వ వర్ధంతి కార్యక్రమాన్ని 2025 ఫిబ్రవరి 14 నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా "భూమి ఇండ్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ విధానాలు మన కర్తవ్యం అనే అంశంపై సభలు సమావేశాలు జరుపుతున్నామని తెలియజేశారు. ఫిబ్రవరి 14న మొదటి రోజు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మియాపూర్ క్రాస్ రోడ్డు వద్దగల తాండ్ర కుమార్ గారి భారీ స్తూపం నుండి టేకు నరసింహ నగర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం టేకు నరసింహనగర్ లో కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, వామపక్ష కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులు మరియు యంసిపిఐ(యు) రాష్ట్ర నాయకత్వం, వివిధ జిల్లాల నుండి పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు హాజర వుతున్నారని తెలియజేశారు. భూమి,ఇండ్లు,ఇళ్ల స్థలాలు కోసం, పేద ప్రజల విముక్తి కోసం. పాలకవర్గాల తప్పుడు విధానాలపై కామ్రేడ్ తాండ్ర కుమార్ గారు రాజి లేని పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి గత టిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలు భూమి ఇండ్లు ఇళ్ల స్థలాలు అంశంపై ప్రజలను మోసగిస్తూ వస్తుందని ఇది తప్పుడు వాగ్దానాలకు తోడుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా మోసం చేస్తుందని ఈ పాలక దోపిడి ఆకాశ వాద ప్రభుత్వాల అప్పుడు విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి మూడవ వర్ధంతి సందర్భంగా ప్రజా చైతన్య కార్యక్రమం చేపడతామని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలోయంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, వర్గ సభ్యులు.తాండ్ర కళావతి,కర్ర దానయ్య,ఇస్లావత్ దశరథ్ నాయక్,పల్లె మురళి,వి తుకారాం నాయక్, కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ డివిజన్ నాయకులు, శివాని, నర్సింహా, వి అనిత, శంకర్,బి పార్వతి, ఇషాక్,టి ఎన్ నగర్ వాసులు కప్పర రమేష్, చంద్రకళ, సి హెచ్ క్రిష్ణ, శ్రీను, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు



# కొనసాగుతున్న క్రాపు డిజిటల్ సర్వే.

## ఏ ఈ ఓ. శ్రీనివాస్.

ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి.కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంమద్దికుంట గ్రామంలో డిజిటల్ క్రాఫ్ట్ సర్వే జి శ్రీనివాస్ వ్యవసాయ విస్తీర్ణాధికారి పంట నమోదు చేయడం జరిగింది. గ్రామంలోని రైతుల పంట పొలాలు చేను చేనుకు తిరిగి పంట నమోదు ఫోన్లో ఫోటోలు తీస్తూ డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ఆన్లైన్ చేయడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యం



ప్రజా గొంతుక జనగామ:మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీతా రావు ,జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుకన్య మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ ను బలపరుస్తూ ప్రతి మహిళకు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన పథకాలను వారికి వివరించే విధంగా పనిచేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికలల్లో మహిళలు రాణించాలని కోరారు. మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి అందరూ సహకరించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరచిన పథకాలను ప్రతి గ్రామంలో ప్రతి మహిళకు చేరే విధంగా పని చేయాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి పథకాలను తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా సభ్యత్వాలు చేసిన జిల్లా నాయకురాలు అందరికీ పోస్టింగ్ లు కల్పించడం జరిగింది. రాజకీయాల్లో మహిళలు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, బుట్రెడ్డి శ్రీలత రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షురాలు మున్నీ బేగం,జిల్లా సెక్రెటరీ సక్కుబాయి,పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, జక్కుల రేణుక, పాలకుర్తి మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తారా,బచన్నపేట మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, పట్టణ మాజీ కౌన్సిలర్ వేమళ్ళ పద్మ, వార్డు అధ్యక్షురాలు ఉమ మహేశ్వరి,దేవేంద్ర,సుమతీ, ఉమా,రజియా,నవ్య శ్రీ, లక్ష్మీ ,కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



## పుట్టగొడుగుల పెంపకంపై

# శిక్షణా తరగతులు ప్రారంభం







.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని చెన్నపురం సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ వారి సహకారం తో భారతి ఫౌండేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో లో జీవనోపాధి కొరకు పుట్ట గొడుగుల పెంపకం పై శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంతోష్ సింగ్ చౌహాన్ సీనియర్ ఆఫీసర్ చేతులు మీదు గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం జీవనోపాధి పొందడానికి ఈ కార్యక్రమం ద్వారా పుట్ట గోడుగుల పెంపకం పై శిక్షణ తీసుకుని సొంతం గా ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో భారతి ఫౌండేషన్ నిర్వాహకులు నిదనపల్లి ప్రసాద్ మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం పై ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ రెడీ మెడ్ గా పెంపకం చేస్తూ లాభాలు పొందుతున్నారు అని మీరు కూడా మీ గ్రామం లో యువతి యువకులు అందరి పుట్టగొడుగుల పెంపకం పై ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు.